


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 07- 02 - 2025

# మా భూమిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ వాళ్లు ఆక్రమించారు..

## న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

అనంతపురము, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
నగరంలోని లెక్చరర్స్ కాలనీలో ఉన్న తమ భూమిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పేరుతో కొంత మంది ఆక్రమించారని భూ యజమాని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాధితులు మీడియాతో మాట్లాడారు.

జైభీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ గారు దళితులకు న్యాయం చేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలపై డిబేట్లో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి శ్రావణ్ కుమార్ గారు
అనంతపురం జిల్లాలో జడ శ్రావణ్ కుమార్ గారి పేరును చెడ్డపేరు తెచ్చే విధంగా వారి పార్టీ జెండాలను అడ్డుపెట్టుకుని కొంతమంది పార్టీ నాయకులు ఇలా మా భూమిని ఆక్రమించుకొని గుడిసెలను వేయడం ఎంతవరకు న్యాయమని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సర్వే నంబర్ 95/1, 2లో ఉన్న భూమిని తమ తండ్రి 1965లో కొనుగోలు చేశారని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని పేదల పేరుతో జైభీమ్ రావ్ భారత్ పార్టీ వాళ్లు గుడిసెలు వేసి ఆక్రమించారని ఆరోపించారు. ప్రీకాస్ట్ ఫెన్సింగ్ వేసిన భూమిలో ఫెన్సింగ్ ధ్వంసం చేసి.. గుడిసెలు వేసుకున్నారని వాపోయారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నారు.
తమ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, తమను దుర్భాషలాడుతూ.. రెచ్చగొడుతూ,
మా వెనకాల హైకోర్టు జడ్జి జడ శ్రావణ్ కుమార్ ఉన్నాడు అంటూ తమపైన కేసులు బనాయించే ప్రయత్నం చేస్తున్నారని కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిత్రార్జితంగా వచ్చిన భూమిలోనే జైభీమ్ రావ్ భారత్ పార్టీ వాళ్లు గుడిసెలు వేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు.




రెవెన్యూ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని తమ భూమిని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించాలని బాధితులు కసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డితోపాటు కసిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కసిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు వేడుకున్నారు.

# అనంతపురంలో రోడ్ సేఫ్టీ మరియు చట్టసేవలపై అవగాహన కార్యక్రమం



అనంతపురము, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయం, అనంతపురము లో రోడ్ సేఫ్టీ మరియు చట్టసేవలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా చట్టసేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ శివ ప్రసాద్ యాదవ్ గారు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంలో, శ్రీ శివ ప్రసాద్ యాదవ్ గారు ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు వాహనాలు నడిపించే అవకాశం ఇవ్వకూడదని, ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం యొక్క అవసరం గురించి కూడా వివరించారు.
తదుపరి, వార్షిక ఆదాయం మూడు లక్షల రూపాయలు కన్నా తక్కువ ఉన్న వారికి, అలాగే మహిళలు మరియు పిల్లలకు అందజేయబడే చట్టసేవల గురించి ఆయన వివరించారు. ఈ సేవలు ప్రజలకు లభించే విధానం, అర్హతల గురించి సమగ్ర అవగాహన కల్పించారు.
కార్యక్రమం చివరలో, గౌరవనీయ న్యాయమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొనేవారితో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించడం, వేగవంతమైన మరియు నిర్లక్ష్య డ్రైవింగ్‌కి దూరంగా ఉండటం వంటి అంశాలపై బాధ్యతాయుతమైన ప్రవర్తనను అనుసరించాలనే ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు:
- శ్రీ ఎం. వీర్రాజు, ఉప రవాణా కమిషనర్, అనంతపురము
- శ్రీ బి. సురేష్ నాయుడు, ప్రాంతీయ రవాణా అధికారి అనంతపురము
- శ్రీమతి వై. సునీత, మోటారు వాహన ఇన్‌స్పెక్టర్
- శ్రీ సి. రఘునాథ్, సహాయ మోటారు వాహన ఇన్‌స్పెక్టర్
- శ్రీ కె.వి.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ మోటారు వాహన ఇన్‌స్పెక్టర్

ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష మరియు లెర్నర్స్ లైసెన్స్ పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు కూడా పాల్గొన్నారు. చివరగా, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు

# ఆర్ ఐ ఓ ఉత్తర్వులు పట్టించుకోని జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, యదేచ్ఛగా ప్రాక్టికల్ వసూలు దందా

అనంతపురము, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
ఈరోజు కణేకల్ మండలంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్,
అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు దోచుకుంటున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వసూలకు కాదేది అనర్హం అన్నచందంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్ కళాశాల ల యాజమాన్యాలు బోర్డు పరీక్షలకు ముందు నిర్వహించే ప్రాక్టికల్స్ క్యాష్ చేసుకొనేందుకు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ ఉన్నాయి. ఒకవైపు మొత్తం ఫీజు చెల్లించాలని మరో వైపు ప్రాక్టికల్స్ లో పాస్ కావాలన్నా ,అధిక మార్కులు వేయాలన్న , పరీక్షల సిబ్బందికి డబ్బులు ఇవ్వాలని అక్రమ వసూలకు పాల్పడడం ఆయా విద్యా సంస్థల యాజమాన్యాల దిగజారుతున్నాయి. అనేది నిదర్శనం ప్రాక్టికల్స్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి వేయి రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై భారం మోపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు దీని వలన విద్యార్థులు సరిగా పరీక్షలు రాయిక పెయిల్ అయ్యే పరిస్థితి ఉంటుందని ఇలాంటి పరిస్థితిని వెంటనే సరిదిద్ది విద్యార్థులకు న్యాయం చేయాలని అంతే కాకుండా కరువు జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యా-





జమాన్యం ప్రాక్టికల్ అక్రమ దందాకు పాల్పడం విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకోవడం ప్రారంభించారు ఇప్పటికే అక్రమ వసుళ్లపై తీవ్ర ఆరోపణల వ్యక్తం అవుతున్న ఆర్ఐవో చోద్యం చూస్తూ ఉండటం సిగ్గుచేటు అక్రమ వసూళ్లు పాల్పడుతున్న కళాశాల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ఆందోళనల తీవ్రతం చేస్తామని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా కార్యదర్శి బాబా పక్రుద్దీన్ పీడీఎస్ యూ నాయకులు ఆనంద్ రాజు, సురేష్, శర్మస్, సుశాంత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలి

## పాళ్యం నారాయణస్వామి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

శింగనమల, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
ఏపీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలుప్రభుత్వము ద్వారా మంజూరు చేయించాలని సంకల్పముతో
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణస్వామి, సిపిఐ సింగనమల నీయోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, సిపిఐ మండల కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో సింగనమల మండలం నాగులగుడ్డం తాండ గ్రామంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి పాళ్యము నారాయణస్వామి మాట్లాడుతూ,
ఇంటి స్థలాలు లేని పక్కా గృహలు రాని లబ్ధిదారులు తో మాట్లాడి వారి అప్లికేషన్ లు వ్రాయడం జరిగినది గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటినిర్మాణినికి ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక,గత ప్రభుత్వం ఇచ్చిన ఓకసెంటు, ఒకటిన్నర సెంటు స్థలాలు గృహాలు చాలక ఊరికి దూరంగా కాపురాలు ఉండడానికి అనువుగాని చోట స్థలాలు ఇవ్వడం వలన చాలామంది లబ్ధిదారులు ఆ ప్రాంతంలో ఉండడాన్ని ఇష్టపడక ఆ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో కంపచెట్లపడి అద్వానంగా తయారైనది అందుకోసం ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి




ఐదు లక్షలు, కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.
పాల్గోన్నవారు,రైతుసంఘము నీయోజకవర్గ అద్యక్షులుమధుయాదవ్ వ్యవసాయకార్మికసంఘము నీయోజకవర్గ కార్యదర్శి,శ్రీనీవాసులు,వ్యవసాయ కార్మికసంఘము మండల కార్యదర్శి మునిస్వామి,రూప్లానాయక్ ,జయరాంనాయక్ ,వేంకటేశ్ నాయక్ ,కూల్లాయినాయక్, దేవమ్మ,లక్ష్మమ్మ,దేవి, నారాయణమ్మ, మంగమ్మ,తదితరులుపాల్గోనడమైనది.

# ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఒక వరం

అనంతపురము, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఒక వరంగా మారిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ అనంతపురం నగరంలోని న్యూ టౌన్ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన సమయానికి ఆయన కళాశాలకు వెళ్లారు. అదే ప్రాంగణంలో ఉన్న హై స్కూల్, ఉర్దూ స్కూల్, ఒకేషనల్ కళాశాలలో కూడా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్య గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం కూడా చేశారు. మధ్యాహ్న భోజన పథకం పై విద్యార్థుల స్పందన అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆకలితో ఉండేవారమని సాయంత్రం ఇంటికి వెళ్లాకనే తినేవారమని విద్యార్థులు అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత కళాశాలలోని ఎక్కువసేపు ఉండి చదువుకుంటున్నామని విద్యార్థులు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం న్యూటన్ జూనియర్ కళాశాలకు సుమారు 20 మండలాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, వీరు మధ్యాహ్నం భోజనం చేసే పరిస్థితి ఉండదన్నారు. అయితే తాజాగా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన ప్రవేశపెట్టడంతో ఇది విద్యార్థులకు ఒక వరంగా మారిందన్నారు. కడుపునిండా భోజనం చేసి సాయంత్రం వరకు చదువుకుంటున్నారన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తుండటంపై అధ్యాపకులను అభినందించారు. త్వరలో పాలిటెక్నిక్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# కూడేరు కు రెగ్యులర్ తహాశీల్దారు ను నియమించండి, సిపిఎం కృష్ణమూర్తి

కూడేరు, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
కూడేరు మండలానికి రెగ్యులర్ తహాశీల్దారు ను నియమించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేశారు. గురువారం రోజు కూడేరు మండలంలోని సిపిఎం పార్టీ ఆఫీస్ నందు మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండలంలో రెగ్యులర్ తహాశీల్దారు లేక మండలంలోని ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత వారం రోజుల నుండి బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ వివిధ రుణాల కోసం క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ల సంతకాల కోసం దూర ప్రాంతాల నుండి మండల ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర పడిగాపులు కాస్తున్నారన్నారు తక్షణమే ఆర్థిక శాఖ మంత్రివర్యులు జోక్యం చేసుకొని కూడేరు మండలానికి రెగ్యులర్ ఎమ్మార్వో ను నియమించి స్థానిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నామన్నారు. భూ సమస్యలు పరిష్కరించి సాగుదారులకి ఆన్లైన్లో తొలగించిన రైతులను భూములను




వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సాగులో ఉన్న రైతులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వం చెప్పిన విధంగా ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం మూడు సెంట్లు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కరీం సాబ్, మండల సహాయ కార్యదర్శి వెంకటేషులు, మండల నాయకులు మల్లికార్జున, వీరప్ప, సూరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఈ ఓ గిరిజా మనోహర్ అవినీతి

ఉరవకొండ, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈవోగా పనిచేస్తున్న గిరిజా మనోహర్ అన్ని తానే డబ్బులు తీసుకుంటూ మధ్యవర్తిగా తన మాటే శాసనంగా అన్ని డిప్రెషన్ల వ్యవహారాల్లోనూ అన్ని అవినీతి అక్రమాల్లోనూ తలదూరుస్తున్నారు. మీకు పర్మనెంట్ ఉద్యోగం గ్యారెంటీ అని చెప్పి హెల్త్ అసిస్టెంట్ మగవారి దగ్గర లక్షలాది రూపాయలు ఒక్కొక్కరితో డబ్బు తీసుకొన్నారు. జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గతంలో పోస్టింగులు కోర్టు ద్వారా వచ్చిన ఉత్తర్వులను ఉద్దేశించి ఇచ్చారన్నారు. ఇప్పుడు తిరిగి వారం రోజుల కిందట రద్దు పరచినారని మా ఉద్యోగాలు మాకు ఇవ్వండి లేదంటే మేము ఇచ్చిన లంచం డబ్బులు లక్షల రూపాయలు మాకు ఇవ్వండి అని ఏవో గిరిజ మనోహర్ చుట్టూ మొగల్ ప్రెసిడెంట్లు తిరుగుతున్నారు. ఇప్పటికైనా గిరిజా మనోహర్ అవినీతి పై విచారణ జరిపి న్యాయం చేయాలని ఉద్యోగాల పేరుతో మోసపోయిన వారు కోరుతున్నారు.

AP 4PG 07 02 2025 FRIDAY qxp_Layout 1 06-02-2025 09:22 PM Page 3



## బీజేపీ పార్టీ లో అంచెల అంచెలాగా ఎదిగిపోయిన కొనకొండ్ల రాజేష్



ఉరవకొండ, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ బీజేపీ పార్టీలో కొద్దికాలంలోనే జిల్లా అధ్యక్ష స్థానం దక్కించుకున్నారు. ఉరవకొండ నియోజకవర్గం లో బీజేపీ పార్టీ 20 ఏళ్లుగా పార్టీ బలోపేతం కాకపోయింది. కొనకొండ్ల రాజేష్ వచ్చిన మూడేళ్లకే పార్టీ బలోపేతం అవుతూ ఆయన కూడా జిల్లా అధ్యక్షుడుగా ఎదిగిపోయారు. రెండు రోజుల క్రితం ఉరవకొండలో గ్రామాల్లో పర్యటిస్తూ సీనియర్ బీజేపీ నాయకులను, కార్యకర్తలను కలిసి మనమందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లనే ఈరోజు జిల్లా స్థాయికి నేను ఎదిగానన్నారు. నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎప్పుడు వచ్చిన అనంతపురంలో అందుబాటులో ఉంటాను అన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మీకు అండగా నేను ఉంటాను అన్నారు. కొనకొండ్ల రాజేష్ కు జిల్లా అధ్యక్ష పదవి వచ్చినా కూడా ఆయనకు ఎలాంటి గర్వం లేదన్నారు. బీజేపీ పార్టీకి చెందిన వార్తలు వాట్సప్ లో ఎప్పటికప్పుడు చూస్తూ ముందుకు కొనసాగుతున్నారు. ఏవైనా వార్తలు ఉంటే ఫోన్ ద్వారా ఆయనే సమాచారం విలేకరులకు అందజేస్తున్నారు.




## దేశాభివృద్ధి, వీరశైవాభి వృద్ధికి అడుగులు



ఉరవకొండ, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ బీజేపీ పార్టీలో కొద్దికాలంలోనే జిల్లా అధ్యక్ష స్థానం దక్కించుకున్నారు. ఉరవకొండ నియోజకవర్గం లో బీజేపీ పార్టీ 20 ఏళ్లుగా పార్టీ బలోపేతం కాకపోయింది. కొనకొండ్ల రాజేష్ వచ్చిన మూడేళ్లకే పార్టీ బలోపేతం అవుతూ ఆయన కూడా జిల్లా అధ్యక్షుడుగా ఎదిగిపోయారు. రెండు రోజుల క్రితం ఉరవకొండలో గ్రామాల్లో పర్యటిస్తూ సీనియర్ బీజేపీ నాయకులను, కార్యకర్తలను కలిసి మనమందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లనే ఈరోజు జిల్లా స్థాయికి నేను ఎదిగానన్నారు. నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎప్పుడు వచ్చిన అనంతపురంలో అందుబాటులో ఉంటాను అన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మీకు అండగా నేను ఉంటాను అన్నారు. కొనకొండ్ల రాజేష్ కు జిల్లా అధ్యక్ష పదవి వచ్చినా కూడా ఆయనకు ఎలాంటి గర్వం లేదన్నారు. బీజేపీ పార్టీకి చెందిన వార్తలు వాట్సప్ లో ఎప్పటికప్పుడు చూస్తూ ముందుకు కొనసాగుతున్నారు. ఏవైనా వార్తలు ఉంటే ఫోన్

## గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి,వివరాలు తెలిస్తే ఆచూకీ తెలపగలరు సిఐ రాజు



కూడేరు, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు కూడేరు సిఐ రాజు తెలిపారు, ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు,విలేకరుల తో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు గాయాలతో గతంలో చికిత్స కొరకు ప్రభుత్వాసుపత్రిలో ట్రీట్మెంట్ డాక్టర్లు చేస్తుండగా, కింద కనపడిచిన వ్యక్తి ఆచూకీ కోసం వివిధ పత్రికలలో ఆయన ఆచూకీ కొరకు అతని బంధువుల గాని లేక తెలిసినవారు కానీ పోలీసులకు సమాచారం ఇవ్వవలెనని గతంలో తెలియచేశామని, ఇంతవ-రకు గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ తెలియజేయలేదని అన్నారు.
ఆ వ్యక్తి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు గాయాలతో చికిత్స పొందుతు గురువారం మరణించాడని, ఇతనిశవాన్ని ప్రస్తుతం అనంతపురం మార్చురీ నందు ఉంచడం జరిగినది, ఇతని గురించి ఎవరికైనా ఎటువంటి సమాచారమైన తెలిసిన యెడల ఈ ఫోన్ నెంబర్లకు9440796814 తెలియపరచగలరు అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరిన షేక్ రియాజ్ ను అభినందిస్తున్న నేహా అయేషా



శింగనమల, ఫిబ్రవరి 6 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్న అభివృద్ధిని చూసి, తను కార్యకర్తలకు ఇస్తున్న భరోసా ధైర్యం, అండగా ఉన్నటువంటి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నగారి నేతృత్వంలో పార్టీ కండువా కప్పుకున్న షేక్ రియాజ్ను తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ మహిళా నాయకురాలు నేహా ఆయేషా పుష్పగుచ్ఛ మిచ్చి అభినందించారు. ఏడు నెలలోనే అనంతపురం లో అభివృద్ధి ఉరకలు వేస్తుందని అందుకు ప్రతిపక్ష పార్టీ నేతలు తెలుగుదేశంలోకి క్యూ కడుతున్నారని తెలిపారు...







## అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

**ఇదొక్కటి చాలు**

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

**దీన్ని ఎలా చేయాలంటే**

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్త పోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

## భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపవ్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపవ్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు

జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.
భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.
రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.
ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.
తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

## శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.

కావాల్సిన పదార్థాలు
శెనగపిండి - ఒక కప్పు
పాల పొడి - పావు కప్పు
నెయ్యి - అర కప్పు
కొబ్బరి తురుము - అర కప్పు
పంచదార పొడి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు

తయారీ ఇలా
1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మా-రుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.



శెనగపిండి ఉపయోగాలు...
శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

# మీనాక్షి చౌదరి ఫస్ట్ క్రష్ ఎవరో తెలుసా.. ఎవరితో ప్రేమలో పడిందంటే?





చాలా మంది హీరోయిన్స్ విషయంలో తమ మొదటి సినిమా తోనే మంచి డెబ్యూ అందుకోవడంతో సాలిడ్ ఆఫర్స్ అందుకుంటారు కానీ కొందరి కేసుల్లో ఇలా ఉండదు. కొందరికి సరైన హిట్ రాకపోయినప్పటికీ వరుస ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. ఇలా ఒక ఫ్లాప్ బ్యూటీ తెలుగు సినిమా సహా సౌత్ లో మంచి హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారుతుంది.

కాగా ఆ హీరోయిన్ ఎవరో కాదు లేటెస్ట్ గా సంక్రాంతికి వస్తున్నాం తో సెన్సేషనల్ హిట్ అందుకున్న బ్యూటీ మీనాక్షి చౌదరి. కాగా మీనాక్షి సినిమాలోకి ఎంటర్ అయ్యిందే మాస్ మహారాజ ఖిలాడీ సినిమాతో అని అందరికీ తెలుసు. కాగా అందులో మీనాక్షి చూపించిన హాట్ షోకి తెలుగు యువత మెస్మరైజ్ కూడా అయ్యారు. అలా ఫ్లాప్ తోనే తన ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఈ తర్వాత ఏమాత్రం తగ్గలేదు.

ఇలా ఒక హిట్టు ఒక ఫ్లాప్ తో తెలుగు సినిమాలో తమిళ్ సినిమాలో హాట్ టాపిక్ గా ఈమె నిలిచింది. అయితే ప్రతీ హీరోయిన్ విషయంలో ఉన్నట్టే ఈమెకి కూడా ఏమన్నా లవ్ స్టోరీలు ఉన్నాయా, అఫైర్స్ ఉన్నాయా అనేది కూడా అప్పుడప్పుడూ చర్చకి వస్తాయి. కాగా ఇపుడు ఇలానే ఓ ఇంట్రెస్టింగ్ ప్రశ్న యాంకర్ సుమ నుంచి ఆమెకి ఎదురు కాగా ఈమె లైఫ్ లో ఇప్పుడు వరకు ఎవరికీ తెలియని ఇంట్రస్టింగ్ చాప్టర్ ని చెప్తున్నాను అని తెలిపింది.

కాగా ప్రతీ ఒక్కరికీ అమ్మాయిలో అబ్బాయిలో తమ లైఫ్ లో కనీసం ఒక్కసారి అయినా కూడా ఒక క్రష్ తప్పకుండా ఉంటారు అని చెప్పుకొచ్చింది. అలానే తన లైఫ్ లో కూడా ఒక క్రష్ ఉన్నారని చెప్పుకొచ్చింది. తన లైఫ్ లో అది కూడా తొమ్మిదో తరగతిలోనే అంటూ అసలు విషయం చెప్పింది. తన టీచర్ అంటే ఎంతో క్రష్ ని తాను మాత్రమే కాదు తమ క్లాస్ లో మిగతా అమ్మాయిలు అంతా ఆ టీచర్ కి ఫ్లాట్ అయ్యిపోయాం అంటూ తన ఫస్ట్ క్రష్ కోసం రివీల్ చేసింది.

అయితే ఇపుడు మాత్రం ఎవరు లేరు అన్నట్టే చెప్పుకొచ్చింది. సినిమాలో కానీ బయట కానీ ఎలాంటి ప్రేమ వ్యవహారాలు లేవని అంటుంది. కాగా ఇదే సందర్భంలో తన పెళ్లి కోసం కూడా ఓపెన్ అయ్యింది. అయితే పెళ్లి చేసుకుంటాను కానీ ఇప్పుడప్పుడే కాదు కొంత సమయం తర్వాత చేసుకుంటాను అంటూ పెళ్లిపై కూడా ఒక క్లారిటీ ఇచ్చేసింది ఈ హ్యాపెనింగ్ హాట్ బ్యూటీ. కాగా ఈ కొన్ని నెలల్లోనే తమిళ్ నుంచి ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అలాగే తెలుగులో మెకానిక్ రాకీ ఇపుడు సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాలతో పలకరించింది. ఇక ముందు కూడా మరిన్ని సినిమాలు తెలుగులో మరియు తమిళ్ లో కూడా చేస్తుంది.

# సినిమా

## బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వయంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవసరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.

ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకెత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com